TGTEL/26/A4015

తెలంగాణ మంజీరా

సామాన్యుని చేతిలో అక్షర అస్త్రం తెలంగాణ మంజీరా

హైదరాబాద్ 02 ఎడిటర్ : సత్యనారాయణ 25, శుక్రవారం, సెప్టెంబర్ 2026 పేజీలు 4 సంపుటి:01 సంచిక : 139 తెలుగువారి పత్రిక..... మీ కోసం

రిపోర్టర్లు కావలెను

తెలంగాణ మంజీరా

తెలుగులో రాయగల సమర్థత, సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు.

తెలుగు రాష్ట్రాలలో సంచలనాలు సృష్టిస్తున్న

తెలంగాణ మంజీరా

మీకు సరైన వేదిక... అన్ని జిల్లాల, మండలాల మరియు నియోజకవర్గాల పరిధిలో పనిచేసేందుకు అవకాశం కల్పిస్తోంది.

98496 38320

2 లో

అక్టోబరు 2న యూపీఐ చెల్లింపులు బంద్..

-యూపీఐ చెల్లింపులపై ఎండీఆర్ ఛార్జీలకు వ్యతిరేకంగా వ్యాపారుల నిరసన

-అక్టోబర్ 2న 'నో యూపీఐ డే' పాటించాలని వ్యాపార సంఘాల పిలుపు

-రూ.2,000 దాటిన లావాదేవీలపై 0.4 శాతం రుసుమును విధించనున్న ప్రభుత్వం

-కొత్త నిబంధనలు వెనక్కి తీసుకోకపోతే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరిక

పనీర్ పేరుతో మోసం ఇక కుదరదు..

దేశవ్యాప్తంగా నిషేధానికి

ఎఫ్ఎస్ఎస్ఏఐ ప్రతిపాదన

fssai

- అనలాగ్ పనీర్‌పై దేశవ్యాప్తంగా నిషేధానికి ప్రతిపాదన
- ఎఫ్ఎస్ఎస్ఏఐ ముసాయిదా నిబంధనలు విడుదల
- పనీర్ పేరుతో వినియోగదారులను తప్పుదోవ పట్టించకుండా చర్య
- 'అనలాగ్' ఉత్పత్తులకు పనీర్ పేరు తొలగింపు
- 'ముసాయిదాపై 60 రోజుల పాటు అభిప్రాయాల స్వీకరణ

2 లో

సీఈసీ జ్ఞానేశ్ కుమార్ 48 గంటల్లోగా

రిజైన్ చేయాలి

2 లో

పెరుగుతున్న ముడిచమురు ధరల ఎఫెక్ట్..

భారీగా నష్టపోయిన స్టాక్ మార్కెట్‌లు..!

ఆ వినాశ సాఫ్ట్‌వేర్‌ను రద్దు చేయాలి

ఎంపీ శశిథరూర్ పిలుపు..!

కొత్త ఓటర్ల ను చేర్చడం, అప్పటికే ఉన్న ఓటర్ల పేర్లను తొలగించడం వంటి విషయాలు ఎన్నికల సంఘంలోని ఇద్దరు కమిషనర్‌ల కు తెలియకుండా జరిగినట్టు వస్తున్న ఆరోపణలు దేశవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తున్నాయి. దాంతో ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ పై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఇలాంటి తరుణంలో ఎన్నికల సంఘం సాఫ్ట్‌వేర్ పై వివాదం చెలరేగుతోంది. ఆ వినాశకర సాఫ్ట్‌వేర్‌ను రద్దు చేయాలని కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ పిలుపునిచ్చారు.ఇటీవల గోవాలో సర్ సందర్భంగా చోటుచేసుకున్న పరిణామాలే థరూర్ స్పందనకు కారణంగా తెలుస్తోంది. ఆ రాష్ట్రంలో కొందరు ఓటర్ల విషయంలో వైరుధ్యాలను డేటాబేస్ గుర్తించింది. క్షేత్రస్థాయిలో పరిశీలన అనంతరం అందులోని 97 మంది తుది ఓటరు జాబితాలో చేర్పునకు అర్హులేనని ఓటరు నమోదు అధికారులు గుర్తించారు. అయితే వారి పేర్లను ఓటరు జాబితాలో పునరుద్ధరించేందుకు వారికి ఆప్షన్ అందుబాటులో లేదు. దాంతో రోల్‌బ్యాక్ ఆప్షన్ కోసం గోవా ప్రధాన ఎన్నికల అధికారి ఈసీకి విన్నవించాల్సి వచ్చింది.

మిగతా 2 లో

ప్రజాస్వామ్యాన్ని కాపాడాల్సిన ఎన్నికల సంఘమే

నిరంకుశంగా మారుతున్నది

ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్యంగా చెప్పుకునే మన దేశంలో ప్రజాస్వామ్యాన్ని కాపాడాల్సిన ఎన్నికల సంఘం తీరు దాదాపు నియంతృత్వ ధోరణిలోకి వెళ్తున్నదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆందోళన వ్యక్తం చేశారు. రాజకీయ వార్తలు చదవండిముగ్గురు ఎన్నికల కమిషనర్లలో ఇద్దరు పదేపదే అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నప్పుడు, ఎన్నికల సంఘం పనితీరును సరిదిద్దాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. ముగ్గురిలో ఇద్దరు ఒక నిర్ణయానికి వ్యతిరేకంగా ఉన్నప్పుడు అది మెజారిటీ కాదా? ఇప్పటి వరకు మెజారిటీ అంటే ఇదే కదా. ఇప్పుడు దాని నిర్వచనం కూడా మారుతున్నట్టుందని పేర్కొన్నారు. ఓటర్ల నమోదు, తొలగింపు, తొలగించిన ఓట్లను తిరిగి చేర్చడం వంటి అంశాల్లో సందేహాలకు తావిచ్చేలా నిర్ణయాలు తీసుకుంటే, 'అసలు మనం ఇంకా ప్రజాస్వామ్యం లోనే ఉన్నామా? అంటూ అనుమానం వ్యక్తం చేశారు. దేశ భవిష్యత్తును ప్రజాస్వామ్య పరిరక్షణ బాధ్యత ఉన్న సంస్థ పునాదులే బలహీనపడుతున్న పరిస్థితిలో దాని నిర్ణయాలకు వదిలేయలేమని అన్నారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు రాజకీయ పార్టీలు, రాజ్యాంగ సంస్థలు, పౌర సంఘాలు, ముఖ్యంగా సుప్రీంకోర్టు కలిసి ముందుకు రావాలని ఆయన ఆకాంక్షించారు.తెలంగాణలో ఓట్ల తొలగింపుపైనా కేటీఆర్ తీవ్రంగా స్పందించారు. ' తెలంగాణలో అత్యధిక ఓట్ల తొలగింపులు బీఆర్ఎస్ గెలిచిన స్థానాల్లోనే ఉండటం ఆశ్చర్యం కలిగించలేద' అని అన్నారు.తెలంగాణలో ప్రస్తుతం ఒకే పోరాటం జరుగుతున్నదని, అది ' కేసీఆర్ వర్సెస్ అందరూ' అని కేటీఆర్ పేర్కొన్నారు. బీఆర్ఎస్‌ను ఓడించేందుకు కాంగ్రెస్, బీజేపీలు కలిసి అనైతిక, అక్రమ, బహిరంగంగా ప్రకటించని కుమ్మక్కుకు పాల్పడ్డాయని ఆరోపించారు. ఇప్పుడు ఆ కుమ్మక్కులోకి ఎన్నికల సంఘం కూడా చేరుతున్నట్టుగా కనిపిస్తున్నదని వ్యాఖ్యానించారు.ఈ వ్యవహారంపై బీఆర్ఎస్ న్యాయస్థానాల్లోనూ, ప్రజల మధ్యనూ పోరాడుతుందని స్పష్టం చేశారు. చట్టవిరుద్ధంగా తొలగించిన ప్రతి ఓటును తిరిగి చేర్పిస్తామని ప్రకటించారు. చివరగా ఆయన తన రాజకీయ సందేశాన్ని మరోసారి స్పష్టం చేస్తూ తెలంగాణలో ఒకే ఒక్క 'సార్' ఉన్నారు. అది కేసీఆర్ సార్. ప్రజలకు ఆయనపై ఉన్న ప్రేమను ఏ 'ఎస్ఐఆర్' కూడా ఓడించలేదు' అని అన్నారు.

'అమెరికా, జపాన్‌లోనూ ఇలాంటివి జరుగుతాయి'

లైంగిక వేధింపులపై బీహార్ మంత్రి

వివాదస్పద వ్యాఖ్యలు

బాగా అభివృద్ధి చెందిన అమెరికా, జపాన్‌లో కూడా మహిళలపై లైంగిక దాడులు, వేధింపులు వంటివి జరుగుతాయని బీహార్ మంత్రి అన్నారు. రాష్ట్రంలో బాలికలపై వరుసగా జరుగుతున్న లైంగిక వేధింపు సంఘటనలపై నిర్దిష్ట కథనాలు సృష్టించవద్దని జర్నలిస్టులను ఆయన హెచ్చరించారు.బీహార్‌లోని సమస్తిపూర్, జమూయి, దర్భంగాలో ఇటీవల బాలికలపై జరిగిన లైంగిక వేధింపుల ఘటనలపై జేడీయూకు చెందిన మంత్రి అశోక్ చౌదరికి మీడియా ప్రతినిధులు పలు ప్రశ్నలు సంధించారు. అయితే 'ఒక నిర్దిష్ట కథనాన్ని సృష్టించవద్దు' అని ఒక జర్నలిస్ట్‌ను ఉద్దేశించి ఆయన అన్నారు. అమెరికా, జపాన్ వంటి దేశాల్లో కూడా ఇలాంటి సంఘటనలు జరుగుతాయని చెప్పారు.కాగా, మంత్రి అశోక్ చౌదరి ఈ సందర్భంగా బీహార్ ప్రజలను కించపరిచారు. 'ఇది 14 కోట్ల జనాభా కలిగిన రాష్ట్రం. ఇక్కడ దుర్మార్గులు, చదువురానివారు, అజ్ఞానులు, అసభ్యంగా ప్రవర్తించేవారు, సంస్కారం లేనివారికి కొదవ లేదు. చట్ట పాలనను దెబ్బతీయడంలోనూ, బీహార్‌కు చెడ్డ పేరు తీసుకురావడంలోనూ వీరు పాత్ర పోషిస్తుంటారు' అని విమర్శించారు.అయితే గత కొన్ని రోజులుగా జరుగుతున్న లైంగిక వేధింపుల సంఘటనలపై ప్రభుత్వానికి ఇక ఏమాత్రం బాధ్యత, అధికారం లేదా? అని ఒక జర్నలిస్ట్ ప్రశ్నించారు. ప్రజలు వీధుల్లో ఎలా తిరగాలి? అని మంత్రి అశోక్ చౌదరిని నిలదీశారు. దీనికి ఆయన ఘాటుగా స్పందించారు. ఎలాంటి నిర్దిష్ట కథనాన్ని సృష్టించవద్దని ఆ జర్నలిస్ట్‌తో అన్నారు. 'మేం ఎలాంటి కథనాన్ని సృష్టించడం లేదు సార్' అని ఆ రిపోర్టర్ సమాధానమిచ్చారు.మరోవైపు జర్నలిస్టుల ప్రశ్నలు ప్రతికూల ధోరణిలో ఉన్నాయని మంత్రి అశోక్ చౌదరి ఆరోపించారు. ప్రశ్నలు ఎలా అడగాలో అన్నది ఆయన వివరించారు. 'వాస్తవానికి ఏం జరిగిందో అడగండి, నేను దానికి సమాధానం ఇస్తాను. ప్రభుత్వానికి అధికారం లేదని మీరు నిర్ధారించలేరు. ఒక జర్నలిస్ట్ అలా నిర్ణయించలేరు. నా మాట వినండి, కేవలం ప్రశ్న అడిగి వెళ్లిపోవద్దు. ఈ రోజు మాపై ప్రశ్నలు లేవనెత్తుతున్న వారి విషయానికొస్తే, వారి హయాంలో పరిస్థితి ఎలా ఉండేదో బీహార్ ప్రజలు చూడలేదా? ప్రభుత్వానికి అధికారం ఉంది, ఆ అధికారం అలాగే ఉంటుంది' అని అన్నారు.అలాగే లైంగిక వేధింపు సంఘటనలపై ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకున్నదని మంత్రి అశోక్ చౌదరి తెలిపారు. జమూయిలో 24 గంటల్లోపు, సమస్తిపూర్‌లో 12 గంటల్లోపు చర్యలు చేపట్టినట్లు చెప్పారు. దుర్మార్గులకు కొదవ లేదని అన్నారు. ఇలాంటి సంఘటనలు ప్రతిరోజూ జరుగుతున్నాయని జర్నలిస్టులు ప్రస్తావించినప్పుడు, 'ఇలాంటి ఘటనలు ఎక్కడైనా జరుగుతాయి. అమెరికాలోనూ, జపాన్‌లోనూ ఇవి జరుగుతుంటాయి. అమెరికాలో ఇలాంటివి జరుగవని ఏమీ లేదు. మనకంటే అమెరికా ఎంతో అభివృద్ధి చెందిన దేశం. అయినప్పటికీ అక్కడ కూడా ఇలాంటి ఘటనలు జరుగుతూనే ఉంటాయి. అసలు విషయం ఏమిటంటే, ప్రభుత్వం నేరస్తులను కాపాడాలని చూస్తోందా లేక వారిపై చర్యలు తీసుకోవడంలో మనం విఫలమవుతున్నామా అనేది కీలకమైన అంశం' అని అన్నారు.

సీఈసీ జ్ఞానేశ్ కుమార్ 48 గంటల్లోగా రిజైన్ చేయాలి

కాక్రోచ్ పార్టీ డిమాండ్

న్యూఢిల్లీ: చీఫ్ ఎన్నికల కమీషనర్ జ్ఞానేశ్ కుమార్ 48 గంటల్లోగా రాజీనామా చేయాలని కోరుతూ కాక్రోచ్ జనతా పార్టీ(జజీపా) డిమాండ్ చేసింది. ఒకవేళ 48 గంటల్లోగా జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయకుంటే, అప్పుడు దేశవ్యాప్తంగా ఆందోళన చేపట్టనున్నట్లు సీజేపీ తన వార్నింగ్‌లో పేర్కొన్నది. నిరవధిక నిరాహార దీక్షకు దిగినున్నట్లు సీజేపీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే తెలిపారు. మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. చీఫ్ ఎలక్షన్ కమిటీసనర్ అతిపెద్ద జాతి వ్యతిరేకి అని, జ్ఞానేశ్ కుమార్ తక్షణమే రాజీనామా చేయాలని, భారత ప్రజాస్వామ్యానికి ఆయన పెను ప్రమాదంగా మారినట్లు అభిజీత్ ఆరోపించారు.ఎలక్షన్ కమీషనర్లు సుఖ్‌బీర్ సింగ్ సంధూ, వివేక్ జోషిలు.. ముఖ్య ఎన్నికల అధికారిపై ఆరోపణలు చేశారు. గడిచిన 10 నెలల్లో 14 సార్లు అభ్యంతరాలు వ్యక్తం చేశామని, కానీ పూర్తి స్థాయి ఎలక్షన్ కమిషన్ పేరుతో నిర్ణయాలు తీసుకున్నారని, తమ అనుమతి లేకుండానే ఆ నిర్ణయాలను వెల్లడించారని, సీఈసీ నిర్ణయాలు అక్రమ రీతిలో ఉన్నట్లు ఇద్దరు కమీషనర్లు చేసిన ఆరోపణలపై ఓ మీడియా కథనాన్ని రాసింది. ఈ నేపథ్యంలో సీజేపీ నేతలు ఇవాళ మీడియా సమావేశం నిర్వహించారు.సీఈసీగా జ్ఞానేశ్ కుమార్ బాధ్యతలు చేపట్టిన తర్వాత .. ఎవరికి ఓటు రావాలి, ఎవరికి ఓటు వద్దు అన్ని విషయాన్ని ప్రభుత్వం నిర్ణయిస్తోందని, ప్రజాస్వామ్యం అంటే ఇదేనా అంటూ అభిజీత్ ప్రశ్నించారు. సుమారు 3 కోట్ల మంది ఓటర్లను తొలగించారని, ఇదేమీ చిన్న సంఖ్య కాదు అని, , 2024 లోక్‌సభ ఎన్నికల్లో ఎన్డీఏ, విపక్షాల మధ్య తేడా కేవలం 2 శాతం ఓట్లు మాత్రమే అని, 13 కోట్ల మంది ఓటర్లను డిలీట్ చేయడం అంటే, దాదాపు 13 నుంచి 14 శాతం ఓట్లను తొలిగించడమే అవుతుందని అభిజీత్ అన్నారు. ఆ 2 శాతం వ్యత్యాసాన్ని పెంచేందుకు జ్ఞానేశ్‌కుమార్ ప్రయత్నాలు చేస్తున్నారా అని కూడా ప్రశ్నించారు.

ఆ వినాశ సాఫ్ట్‌వేర్‌ను రద్దు చేయాలి

ఎంపీ శశిథరూర్ పిలుపు..!

కానీ వారి నుంచి అనుమతులు లభించకపోవడంతో ఓటర్ల పేర్లు ఎంటర్ చేయలేకపోయారని, ఆ యాప్ (జుజ×చీవ్ ాజూజూ) ను ఢిల్లీ నుంచి నియంత్రిస్తున్నారని జాతీయ మీడియా కథనం పేర్కొన్నది. గోవాలో ఓటరు జాబితాలో పేరు లేకపోతే కేవలం ఓటు మిస్ అవడమే గాకుండా, అనేక ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు కోల్పోతారు. ఇదే రాజకీయంగా తీవ్ర వివాదమవుతోంది. ప్రభుత్వ ఆసుపత్రులలో అందుబాటులోలేని సూపర్-స్పెషాలిటీ చికిత్సలకు నిధులు సమకూర్చే గోవా మెడిక్లెయిమ్ పథకం కేవలం ఆ రాష్ట్ర ఓటర్లకు మాత్రమే అందుబాటులో ఉందని ఆ కథనం పేర్కొన్నది.దీనిపైనే థరూర్ స్పందించారు. ఇది తీవ్రమైన విషయమని, దీని ద్వారా భారత పౌరుల రాజ్యాంగ హక్కులు కోల్పోవడమే గాకుండా డయాలసిస్ వంటి పలు చికిత్సలకూ దూరం అవుతున్నారని పేర్కొన్నారు. రాజకీయ కుతంత్రాలే చెడ్డవనుకుంటే, ఇక అమానవీయ ప్రవర్తన ఏమాత్రం సహించలేనిదని అన్నారు. దీనిపై ఎన్నికల సంఘం క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. వినాశకరమైన ఈసీ సాఫ్ట్‌వేర్‌ను వెంటనే రద్దు చేయాలని చెప్పారు. ఈసీ యాప్ కలిగించిన నష్టాన్ని సరిదిద్దడం అత్యావశ్యకమని థరూర్ పోస్టు పెట్టారు.

పెరుగుతున్న ముడిచమురు ధరల ఎఫెక్ట్..

భారీగా నష్టపోయిన స్టాక్ మార్కెట్‌లు..!

దేశీయ స్టాక్ మార్కెట్లు ఇవాళ్టి (గురువారం) ట్రేడింగ్‌లో భారీ నష్టాలను చవిచూశాయి. పెరుగుతున్న ముడిచమురు ధరలు , ప్రపంచ మార్కెట్లలో అమ్మకాల ప్రభావంతో ఇన్వెస్టర్లు రిస్క్ తీసుకునేందుకు వెనుకంజవేశారు. దాంతో బ్యాంకింగ్, ఆర్థికరంగ షేర్లలో భారీగా అమ్మకాలు జరిగాయి. సెన్సెక్స్1,247.71 పాయింట్లు నష్టపోయి 73,580.54 వద్ద ముగిసింది. నిఫ్టీ 383.70 పాయింట్లు కోల్పోయి 23,063.10 వద్ద స్థిరపడింది.అయితే ఈ మార్కెట్ పతనం ప్రధాన షేర్లకు మాత్రమే పరిమితం కాలేదు. నిఫ్టీ మిడ్‌క్యాప్ సూచీ 2.25 శాతం, స్మాల్‌క్యాప్ సూచీ 1.53 శాతం నష్టపోయాయి. నిఫ్టీలో మూడు షేర్లు మినహా మిగిలినవన్నీ నష్టాల్లోనే ముగిశాయి. బజాజ్ ఫైనాన్స్, హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్ ఇన్సూరెన్స్, యాక్సిస్ బ్యాంక్ షేర్లు భారీగా పడిపోయి ఒత్తిడి పెంచాయి. బ్యాంకింగ్, ఆర్థికరంగ షేర్లపై అమ్మకాల ప్రభావం ఎక్కువగా కనిపించింది. నిఫ్టీ ఫైనాన్షియల్ సర్వీసెస్, నిఫ్టీ బ్యాంక్, నిఫ్టీ ప్రైవేట్ బ్యాంక్ సూచీలు కూడా భారీగా నష్టపోయాయి.పెరుగుతున్న బాండ్ ఈల్డ్స్, అంతర్జాతీయ మార్కెట్లలో అనిశ్చితి ఈ రంగంపై ఇన్వెస్టర్ల ఆందోళనను పెంచాయి. మీడియా, ఫార్మా సూచీలు కూడా నష్టాల్లో ముగిసినా మిగతా రంగాలతో పోలిస్తే నష్టం తక్కువగా ఉంది. నిఫ్టీ 23,000 స్థాయిని నిలబెట్టుకోలేకపోతే 22,900-22,800 వరకు పడిపోయే అవకాశం ఉందని మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. 23,200 స్థాయి తక్షణ నిరోధంగా ఉంటుందని పేర్కొన్నారు. ముడిచమురు ధరలు, ప్రపంచ బాండ్ మార్కెట్ పరిణామాలపై ఇన్వెస్టర్లు అప్రమత్తంగా ఉన్నారని నిపుణులు అన్నారు.

పనీర్ పేరుతో మోసం ఇక కుదరదు.. దేశవ్యాప్తంగా నిషేధానికి ఎఫ్ఎస్ఎస్ఏఐ ప్రతిపాదన

పనీర్ పేరుతో విక్రయిస్తున్న నాన్-డెయిరీ ఉత్పత్తులపై కేంద్రం కీలక చర్యలకు సిద్ధమవుతోంది. దేశవ్యాప్తంగా అనలాగ్ పనీర్ తయారీ, విక్రయాలను నిషేధించేలా ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఎఫ్ఎస్ఎస్ఏఐ) ప్రతిపాదించింది. ఇందుకు సంబంధించిన ముసాయిదా నిబంధనలను ప్రజల అభిప్రాయాల కోసం విడుదల చేసింది.

ఎఫ్ఎస్ఎస్ఏఐ ముసాయిదా ప్రకారం.. పనీర్ స్వభావం, అందులో ఉపయోగించిన పదార్థాల విషయంలో వినియోగదారులు తప్పుదోవ పట్టకుండా ఈ మార్పులు తీసుకొస్తున్నారు. ప్రస్తుతం 'అనలాగ్ ఇన్ డెయిరీ కాంటెక్స్ట్' కేటగిరీలో లైసెన్స్ లేదా రిజిస్ట్రేషన్ పొందిన ఉత్పత్తులు ఇకపై తమ పేరు, లేబుల్, మార్కెటింగ్‌లో 'పనీర్' అనే పదాన్ని ఉపయోగించకూడదు.ఈ నిబంధనలను ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ (ప్రొహిబిషన్ అండ్ రెస్ట్రిక్షన్స్ ఆన్ సేల్స్) రెగ్యులేషన్స్‌లో చేర్చాలని ఎఫ్ఎస్ఎస్ఏఐ నిర్ణయించింది. ముసాయిదాపై అభిప్రాయాలను 60 రోజుల వ్యవధిలో స్వీకరించనున్నారు. ఇప్పటికే పలు రాష్ట్రాలు అనలాగ్ పనీర్ తయారీ, విక్రయాలపై నిషేధం విధించాయి.మహారాష్ట్రలో ఇటీవల ఆర్టిఫిషియల్ అనలాగ్ పనీర్ తయారీ, పంపిణీ, విక్రయాలపై ఏడాది పాటు నిషేధం విధించారు. రాష్ట్రంలో ఇటీవల పరీక్షించిన పనీర్ నమూనాల్లో 35 శాతానికి పైగా నాణ్యత పరీక్షల్లో విఫలమయ్యాయి. కూరగాయల కొవ్వు కల్తీ ఉన్నట్లు పరీక్షల్లో తేలడంతో ఈ చర్య తీసుకున్నారు. గుజరాత్ ప్రభుత్వం కూడా నాన్-స్టాండర్డ్ అనలాగ్ పనీర్, చీజ్, వెన్న తయారీ, నిల్వ, రవాణా, పంపిణీ, విక్రయాలపై రాష్ట్రవ్యాప్తంగా నిషేధం ప్రకటించింది.కూరగాయల నూనెతో పాటు ఇతర డెయిరీయేతర పదార్థాలతో తయారు చేసిన ఉత్పత్తులను పనీర్‌గా విక్రయించడం వల్ల వినియోగదారులు మోసపోయే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. దీనివల్ల అసలైన పాల ఉత్పత్తుల తయారీదారులకు నష్టం కలగడంతో పాటు ఆహార భద్రతపై ఆందోళనలు పెరుగుతున్నాయి.

ఘనంగా సమైక్య 17వ వార్షిక సర్వసభ్య సమావేశం

నర్సాపూర్, తెలంగాణ మంజీరా న్యూస్ :

కౌడిపల్లి మండల సమైక్య ఆధ్వర్యంలో 17వ వార్షిక సర్వసభ్య సమావేశాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎస్‌బీఐ బ్యాంకు మేనేజర్, డీసీసీబీ ఫీల్డ్ ఆఫీసర్ శ్రీకాంత్ హాజరయ్యారు. అలాగే స్థానిక సర్పంచ్ చంద్రం కృష్ణ గౌడ్, సభ అధ్యక్షురాలు పున్నెమ్మ, కార్యదర్శి, కోశాధికారి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏపీఎం సంగీత మాట్లాడుతూ మండల సమైక్య ఆధ్వర్యంలో చేపడుతున్న కార్యక్రమాలు, మహిళా సంఘాల కార్యకలాపాలు, సభ్యుల ఆర్థికాభివృద్ధికి సంబంధించిన అంశాలపై చర్చించినట్లు తెలిపారు. మహిళా సంఘాలు మరింత బలోపేతం కావడానికి అందరూ సమన్వయంతో పనిచేయాలన్నారు. ఈ సమావేశంలో సీసీలు ఉమా శంకర్,శ్రీకాంత్ చారి, రజిత, అకౌంటెంట్ తులసి, ఆపరేటర్ శ్రీనివాస్ వివో ఏ లు పాల్గొన్నారు.

అంగరంగ వైభవంగా వినాయకుని నిమజ్జనం వేడుకలు

ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే చింతా ప్రభాకర్

సంగారెడ్డి, తెలంగాణ మంజీరా న్యూస్ :

పట్టణంలోని గొల్లగూడెంలో లాడే మల్లేశం ఆధ్వర్యంలో నిర్వహించిన వినాయక నిమజ్జన కార్యక్రమం ఉత్సాహభరితంగా సాగింది. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ హాజరై వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నిమజ్జన ఊరేగింపులో పాల్గొన్న ఎమ్మెల్యే చింత ప్రభాకర్ డీజే పాటలకు స్టెప్పులు వేస్తూ సందడి చేశారు. ఎమ్మెల్యేతో పాటు యువకులు, నాయకులు ఉత్సాహంగా నృత్యాలు చేస్తూ వేడుకల్లో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సీడీసీ చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, చింతా సాయినాథ్, లాడే బాలు, శ్రావణ్ రెడ్డి, వాజిత్, మోహన్ సింగ్ నాయక్, చింటూ, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

రాచన్న స్వామి దేవస్థానంలో హుండీ లెక్కింపు

రూ.4,60,340 హుండీ ఆదాయం

కోహీర్, తెలంగాణ మంజీరా న్యూస్ :

మండల పరిధిలోని బడంపేట గ్రామంలోని శ్రీ భద్రకాళి సమేత శ్రీ రాచన్న స్వామి దేవస్థానంలో గురువారం ఉదయం హుండీ లెక్కింపు కార్యక్రమం నిర్వహించారు. బొంతపల్లి దేవస్థానం కార్యనిర్వహణాధికారి రామబ్రహ్మాచారి పర్యవేక్షణలో, ఆలయ కార్యనిర్వహణాధికారి వి. శివరుద్రప్ప సమక్షంలో హుండీ లెక్కింపు చేపట్టారు. ఈ లెక్కింపులో స్వామివారి హుండీ ద్వారా రూ.4,60,340 ఆదాయం వచ్చినట్లు ఆలయ అధికారులు తెలిపారు. భక్తులు సమర్పించిన కానుకలను ఆలయ సిబ్బంది, కమిటీ సభ్యులు కలిసి లెక్కించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దయానంద్ పటేల్, రెనోవేషన్ కమిటీ సభ్యులు జగదీశ్వర్ స్వామి, బాపూజీ, రాజు, శ్రీపాల్, నర్సింలు, ప్రతాప్ రెడ్డి, గోపాల్, సరస్వతి, రమేష్, ఆలయ అర్చకులు జగదీశ్వర్ స్వామి, చెన్న వీరయ్య స్వామి, బిచ్చయ్య స్వామి, రఘు స్వామి, సిబ్బంది శివకుమార్, భుజంగం, విశ్వనాథం, ఆలయ భక్తులు పాల్గొన్నారు.

అక్టోబరు 2న యూపీఐ చెల్లింపులు బంద్.

దేశంలో డిజిటల్ చెల్లింపుల వ్యవస్థలో కీలకమైన యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ (యూపీఐ) ద్వారా జరిపే కొన్ని లావాదేవీలపై ఛార్జీలు విధించాలన్న ప్రభుత్వ నిర్ణయంపై వ్యాపార వర్గాలు భగ్గుమన్నాయి. ఈ కొత్త నిబంధనలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా అక్టోబర్ 2 (గాంధీ జయంతి) నాడు "నో యూపీఐ డే" పాటించాలని పలు వాణిజ్య, వ్యాపార సంఘాలు పిలుపునిచ్చాయి. ఆ రోజున తమ దుకాణాల్లోని యూపీఐ క్యూఆర్ కోడ్‌లు, స్కానర్లు, సౌండ్ బాక్సులను నల్లటి వస్త్రంతో కప్పివేసి నిరసన తెలపాలని నిర్ణయించాయి.అక్టోబర్ 15 నుంచి అమల్లోకి కొత్త నిబంధనలుఅక్టోబర్ 15 నుంచి యూపీఐ చెల్లింపులకు సంబంధించి కొత్త నిబంధనలు అమల్లోకి రానున్నాయి. దీని ప్రకారం, వ్యాపారులుస్వీకరించే రూ.2,000కు పైబడిన ప్రతి యూపీఐ లావాదేవీపై 0.4 శాతం మర్చంట్ డిస్కౌంట్ రేట్ (వీణ=) చెల్లించాల్సి ఉంటుంది. అయితే, ఒక లావాదేవీపై గరిష్ఠంగా రూ.300 మాత్రమే ఛార్జ్ చేస్తారు.అయితే, వ్యక్తుల మధ్య జరిగే (ూ2ూ - పర్సన్ టు పర్సన్) యూపీఐ లావాదేవీలపై ఎలాంటి ఛార్జీలు ఉండవు. అలాగే, నెలకు రూ.1 లక్ష వరకు యూపీఐ ద్వారా చెల్లింపులు స్వీకరించే చిన్న వ్యాపారులకుకూడా ఈ ఎండీఆర్ నుంచి మినహాయింపు ఇచ్చారు. 2026 ఆగస్టు నెలలోనే వ్యాపారులకు రూ.8.95 ట్రిలియన్ల విలువైన 15.51 బిలియన్ల లావాదేవీలు జరగ్గా, అందులో రూ.2,000కు పైబడిన చెల్లింపుల వాటానే సుమారు 67 శాతం ఉండటం గమనార్హం.వ్యాపారుల ఆందోళన ఎందుకు?తమకు ఇప్పటికే చాలా తక్కువ లాభాలు వస్తుండగా, ఇప్పుడు యూపీఐపై కొత్త ఛార్జీలు విధించడం వల్ల ఆర్థికంగా మరింత భారం పడుతుందని వ్యాపారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. డిజిటల్ ఇండియాను ప్రోత్సహించి, పారదర్శక లావాదేవీలు జరుపుతున్న తమను ప్రోత్సహించాల్సింది పోయి, ఇలా ఛార్జీలతో శిక్షించడం సరికాదని వారు వాదిస్తున్నారు. మహారాష్ట్ర ఛాంబర్ ఆఫ్ కామర్స్, ఆల్ ఇండియా కన్స్యూమర్ ప్రొడక్ట్స్ డిస్ట్రిబ్యూటర్స్ ఫెడరేషన్‌వంటి అనేక జాతీయ స్థాయి సంఘాలు ఈ నిరసనకు మద్దతు ప్రకటించాయి.ఈ అంశంపై పెట్రోలియం డీలర్లు, స్టాక్ బ్రోకర్లు కూడా తమకు మినహాయింపులు ఇవ్వాలని కోరుతున్నారు. ఇప్పటికే పెట్రోలియం మంత్రిత్వ శాఖ డీలర్లతో చర్చలు జరపగా, క్యాపిటల్ మార్కెట్ లావాదేవీలపై విధించిన 0.02 శాతం ఎండీఆర్‌పై బ్రోకర్ల ఆందోళనలను పరిశీలిస్తామని సెబీ హామీ ఇచ్చింది. అక్టోబర్ 15 లోగా ప్రభుత్వం ఈ ఛార్జీలను ఉపసంహరించుకోకపోతే తమ నిరసనను మరింత ఉద్ధృతం చేస్తామని వ్యాపార సంఘాలు హెచ్చరించాయి.

తునికి ఎంజేపీటిబీసీడబ్ల్యూఆర్ పాఠశాలలో యూనిఫాంల పరిశీలన

నర్సాపూర్, తెలంగాణ మంజీరా న్యూస్ :

కౌడిపల్లి మండలంలోని తునికి ఎంజేపీటిబీసీడబ్ల్యూఆర్ పాఠశాలలో విద్యార్థుల కోసం కుట్టించిన యూనిఫాంలను మెదక్ జిల్లా యూనిఫాంల ప్రత్యేక అధికారి, డైరెక్టర్ లక్ష్మీదిది గురువారం పరిశీలించారు. పాఠశాలలో విద్యార్థులకు అందించేందుకు సిద్ధం చేసిన యూనిఫాంలను పరిశీలించి, వాటి కుట్టు నాణ్యత, కొలతలు, వస్త్ర నాణ్యత తదితర అంశాలను ఆమె స్వయంగా పరిశీలించారు. విద్యార్థులకు యూనిఫాంలు సక్రమంగా సరిపోయేలా ఉండేలా చూడాలని, కుట్టు పనిలో నాణ్యతకు ప్రాధాన్యం ఇవ్వాలని సంబంధిత సిబ్బందికి సూచించారు. యూనిఫాంల తయారీ ప్రక్రియలో ఎలాంటి లోపాలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. విద్యార్థులకు సౌకర్యవంతంగా ఉండే విధంగా యూనిఫాంలను సిద్ధం చేయాలని సూచించారు. అనంతరం యూనిఫాంల తయారీకి సంబంధించిన వివరాలను సంబంధిత సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా నాణ్యమైన యూనిఫాంలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ పరిశీలన కార్యక్రమంలో ఏపిడి సరస్వతి, ఏపిఎం సంగమేశ్వర్,సీసీ ఉమా శంకర్ ,వీవోఏ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

నర్సాపూర్‌లో గుర్తు తెలియని చిన్నారి

నర్సాపూర్, తెలంగాణ మంజీరా న్యూస్ :

పట్టణంలోని ఎల్ఐసీ కార్యాలయం సమీపంలో సుమారు రెండేళ్ల వయస్సు ఉన్న గుర్తు తెలియని చిన్నారి కనిపించినట్లు పోలీసులు తెలిపారు. చిన్నారి తల్లిదండ్రులు, కుటుంబ సభ్యుల వివరాలు ప్రస్తుతం తెలియలేదు. చిన్నారిని ఎవరైనా గుర్తించినా, లేదా చిన్నారి తల్లిదండ్రులు, బంధువులు, పరిచయస్తుల ఆచూకీ తెలిసిన వెంటనే నర్సాపూర్ పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని పోలీసులు కోరారు. చిన్నారి తల్లిదండ్రులను గుర్తించి వారి వద్దకు చేర్చేందుకు ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. చిన్నారికి సంబంధించిన ఏవైనా వివరాలు తెలిసిన వారు నర్సాపూర్ ఎస్ఐ రంజిత్ రెడ్డిని 8712657941 నంబర్‌కు సంప్రదించాలని సూచించారు. చిన్నారి తల్లిదండ్రులను త్వరగా గుర్తించేందుకు ఈ సమాచారాన్ని వాట్సాప్ గ్రూపులు, సోషల్ మీడియా ద్వారా విస్తృతంగా పంచుకోవాలని పోలీసులు కోరారు.

తూప్రాన్‌లో సీనియర్ ఖో-ఖో జిల్లా జట్ల ఎంపికలు

మహిళా, పురుషుల జట్ల ఎంపికకు క్రీడాకారులకు పిలుపు

తూప్రాన్, సెప్టెంబర్ 24, తెలంగాణ మంజీరా ప్రతినిధి:

మెదక్ జిల్లా ఖో-ఖో అసోసియేషన్ ఆధ్వర్యంలో సీనియర్ ఖో-ఖో మహిళా, పురుషుల జిల్లా జట్ల ఎంపికలు ఈ నెల 27న తూప్రాన్‌లో నిర్వహించనున్నట్లు అసోసియేషన్ అధ్యక్షులు ఎస్. హరికిషన్, జనరల్ సెక్రటరీ బి. శ్రీకాంత్ గౌడ్ తెలిపారు. సెప్టెంబర్ 27, ఆదివారం తూప్రాన్‌లోని ౧+=ా ఽ జీజ దీఙాలో ఎంపికలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. మెదక్ జిల్లాలోని ప్రతిభావంతులైన సీనియర్ ఖో-ఖో క్రీడాకారులు ఈ ఎంపికల్లో పాల్గొనాలని వారు కోరారు. ఎంపికైన క్రీడాకారులను వచ్చే నెలలో హాలియాలో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి ఖో-ఖో పోటీలకు మెదక్ జిల్లా జట్ల తరఫున పంపించనున్నట్లు తెలిపారు. క్రీడాకారులు నిర్ణీత సమయానికి వేదికకు చేరుకుని ఎంపికల్లో పాల్గొని తమ ప్రతిభను చాటుకోవాలని సూచించారు. జిల్లా జట్లకు ఎంపికై రాష్ట్రస్థాయి పోటీల్లో రాణించి మెదక్ జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని అసోసియేషన్ ప్రతినిధులు ఆకాంక్షించారు.

ఎంపికల వివరాలు:

వేదిక: TGRS & JC BOYS, తూప్రాన్ తేదీ: సెప్టెంబర్ 27, 2026 (ఆదివారం)
క్రీడ: సీనియర్ ఖో-ఖో -- మహిళా, పురుషులు సంప్రదించాల్సిన నంబర్లు:
ఎస్. హరికిషన్ -- అధ్యక్షులు బి. శ్రీకాంత్ గౌడ్ --9963770406 నాగగౌడ్ -- 8309821973 త్రిశూల్ -- 9491333133 నవీన్ -- 9553810943..

ట్రాన్సిట్ హోంను ఆకస్మికంగా తనిఖీ

-విదేశీయులకు ఏలాంటి ఇబ్బంది లేకుండా చూడాలి -ట్రాన్సిట్ హోం భద్రత దృష్ట్యా పై పలు సూచనలు

-జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్

సంగారెడ్డి, తెలంగాణ మంజీరా న్యూస్ :

జిల్లాలోని జోగిపేట సబ్‌జైల్లో ఏర్పాటు చేసిన ట్రాన్సిట్ హోం ను జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఆకస్మికంగా తనిఖీ చేసి, భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ పరితోష్ పంకజ్ మాట్లాడుతూ పాస్‌పోర్టు గడువు ముగిసిన వారు, ఇతర కారణాలతో దేశంలో ఉండాల్సిన పరిస్థితి ఏర్పడిన విదేశీయులను వారి దేశాలకు తిరిగి పంపించే వరకు ట్రాన్సిట్ హోంలో ఉంచుతున్నట్లు తెలిపారు. ట్రాన్సిట్ హోంలో ఉన్న విదేశీయుల భద్రత దృష్ట్యా కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. విదేశీయులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన వసతులు, సదుపాయాలు కల్పించాలని, నిబంధనలకు అనుగుణంగా వారిని చూసుకోవాలని ట్రాన్సిట్ హోం అధికారులను ఆదేశించారు. ట్రాన్సిట్ హోం పరిసరాల్లో భద్రతా చర్యలను నిరంతరం పర్యవేక్షించాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ వెంట సీఐ అనిల్ కుమార్, ఎస్ఐ శ్రీకాంత్, జైలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మా పోరాట ఫలితమే నేటి ఇళ్ల పట్టాలు

ఇళ్ల పట్టాలు పొందిన రైతులకు మౌలిక వసతులు కల్పించాలి

తోగార్ పల్లి మాజీ సర్పంచ్ మౌనిక - శ్రీధర్‌రెడ్డి

కొండాపూర్, తెలంగాణ మంజీరా న్యూస్ :

తోగర్ పల్లి ,అలియాబాద్ గ్రామాల రెవెన్యూ శివార్లలో భూములు ఇచ్చిన రైతులకు ఎట్టకేలకు ఇళ్ల పట్టాలు అందడం సంతోషకరమని, ఇది తమ సుదీర్ఘ పోరాట ఫలితమేనని తోగర్ పల్లి మాజీ సర్పంచ్ మౌనిక శ్రీధర్‌రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. 2011లో అప్పటి ప్రభుత్వం పేదలకు ఇళ్ల స్థలాలు కల్పించేందుకు అసైన్‌మెంట్ భూమి ని రైతుల నుంచి భూసేకరణ చేపట్టిందని తెలిపారు. తోగర్ పల్లి శివారులోని సర్వే నంబర్ 418 లో సుమారు 44 ఎకరాల భూమిని పరిశ్రమ అవసరాల కోసం ప్రభుత్వం కేటాయించిందని, ఆ భూములు ఇచ్చిన రైతులకు అలియాబాద్ శివారులో ఇళ్ల స్థలాలు కేటాయించినట్లు తెలిపారు. భూములు ఇచ్చిన రైతులు ఇళ్ల స్థలాల కోసం సుదీర్ఘకాలంగా ఎదురుచూశారని పేర్కొన్నారు. పదిహేనేళ్ల పోరాటానికి ఫలితం. భూములు కోల్పోయిన రైతులకు ఇళ్ల స్థలాలు దక్కే వరకు అనేక దశల్లో పోరాటం చేశామని, రైతుల సమస్య పరిష్కారం కోసం అధికారులను కలిసి వినతులు అందించడంతో పాటు అవసరమైన సందర్భాల్లో న్యాయపరమైన పోరాటం కొనసాగించామని మౌనిక

శ్రీధర్‌రెడ్డి తెలిపారు. సుదీర్ఘకాలం తర్వాత రైతులకు ఇళ్ల పట్టాలు అందడం తమ పోరాటానికి దక్కిన ఫలితంగా భావిస్తున్నామని అన్నారు.

దేవాలయాలకు రహదారి కోసం..

418 సర్వే నెంబర్ లో దేవాలయాలకు స్థలాలు కేటాయించడంతో పాటు వాటికి సరైన రహదారి సౌకర్యం కల్పించేందుకు గతంలో సర్పంచ్‌గా ఉన్న సమయంలోనూ భూమి కేటాయించమని తెలిపారు. దేవాలయాలకు వెనుక వైపు నుంచి రహదారి కల్పిస్తామన్న ప్రతిపాదనకు అంగీకరించకుండా, ప్రజలకు సౌకర్యంగా ఉండేలా ప్రధాన రహదారి నుంచి మార్గం కల్పించాలని కోరినట్లు చెప్పారు. పల్లె ప్రకృతి వనం తదితర అంశాలకు సంబంధించి గ్రామ అభివృద్ధి, రైతుల ప్రయోజనాల కోసం న్యాయస్థానాన్ని ఆశ్రయించి పోరాటం చేసినట్లు వివరించారు. ఈ పోరాటాల ఫలితంగానే రైతులకు ఇళ్ల స్థలాలు, దేవాలయాలకు రహదారి సౌకర్యం వంటి అంశాల్లో ముందడుగు పడిందన్నారు.

ఇందిరమ్మ ఇళ్లే లక్ష్యం

"ఇళ్ల స్థలలా పట్టాలు వచ్చాయి.. ఇక ఇందిరమ్మ ఇళ్లే మా తదుపరి లక్ష్యం" అని మౌనిక శ్రీధర్‌రెడ్డి అన్నారు. పట్టాలు ఇవ్వడంతోనే రైతుల సమస్య పూర్తిగా పరిష్కారం కాదని, ఇళ్ల స్థలాల వద్ద రోడ్లు, తాగునీరు, విద్యుత్, డ్రైనేజీ తదితర మౌలిక వసతులు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. రైతులకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసి ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వం సహకరించాలని విజ్ఞప్తి చేశారు. భూములు ఇచ్చిన రైతులు భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా అధికారులు ప్రత్యేక దృష్టి సారించి ఇళ్ల స్థలాలను అభివృద్ధి చేయాలని మౌలిక శ్రీధర్‌రెడ్డి కోరారు.

భక్తిశ్రద్ధల మధ్య అంబేద్కర్ సంఘ గణపతి నిమజ్జనోత్సవం

ఆధ్యాత్మిక శోభతో కన్నులపండువగా వేడుకలు..

భారీ ఊరేగింపుతో పెద్ద చెరువులో నిమజ్జనం

తూప్రాన్, సెప్టెంబర్, 24. తెలంగాణ మంజీరా ప్రతినిధి:

విఘ్నాలను తొలగించి, శుభాలను ప్రసాదించే ఆ విఘ్నేశ్వరుడికి భక్తులు ఘనంగా వీడ్కోలు పలికారు. తూప్రాన్ అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన గణపతి నిమజ్జనోత్సవం గురువారం సాయంత్రం భక్తిశ్రద్ధలు, ఆధ్యాత్మిక సందడితో కన్నులపండువగా జరిగింది. గణనాథుడిని ప్రత్యేకంగా అలంకరించి స్వాగత వేదిక వద్ద ఘనంగా స్వాగతం పలికారు. వేదమంత్రాలు, భక్తి గీతాలు, జై గణేశ్ నినాదాల మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించి, గణపతి బప్పా మోరియా అంటూ భక్తులు భక్తిపారవశ్యంలో మునిగిపోయారు. అనంతరం భారీ ఊరేగింపుగా గణనాథుడిని తీసుకెళ్లారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని నృత్యాలు, భజనలు, జై గణేశ్ నినాదాలతో ఉత్సవానికి ఆధ్యాత్మిక శోభను తీసుకువచ్చారు. సంప్రదాయబద్ధంగా పూజలు నిర్వహించిన అనంతరం తూప్రాన్ పెద్ద చెరువు గంగమ్మ ఒడిలో గణనాథుడి నిమజ్జనోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. 'వచ్చే ఏడాది మరింత వైభవంగా రావాలి.. భక్తులందరినీ చల్లగా చూడాలి' అంటూ భక్తులు గణపయ్యను ప్రార్థిస్తూ వీడ్కోలు పలికారు. నిమజ్జన కార్యక్రమం సందర్భంగా భక్తుల్లో ఆధ్యాత్మిక ఆనందం వెల్లివిరిసింది. గణనాథుడి ఆశీస్సులతో తూప్రాన్ ప్రజలందరికీ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం కలగాలని భక్తులు ఆకాంక్షించారు. ఈ కార్య క్రమంలో అంబేద్కర్ సంఘం నాయకులు గజ్జెల్లి కృష్ణ, మన్నె భానుప్రసాద్, మామిడి వెంకటేష్, సామల అశోక్, మన్నె శ్రీనివాస్, భైరం సత్యలింగం, ఏర్పుల లక్ష్మణ్, ఏర్పుల సాయిప్రసాద్, సర్గల నర్సింలు, మన్నె ఆనంద్, సర్గల రాములు, పసుల నర్సింగ్ రావు, ఏర్పుల బాబు రాంప్రసాద్, కే. ప్రవీణ్, కాలకంటి సత్యనారాయణ, చిట్టిమిల్ల అనిల్ కుమార్ తో పాటు అంబేద్కర్ సంఘం సభ్యులు, ప్రజా ప్రతినిధులు, భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

బై బై గణేష్... గణపతి బప్పా మోరియా..!

-చిన్నారుల ఆట పాట... భక్తుల కోలాటం-ఘనంగా గణనాథుని శోభయాత్ర

-పట్నం రవితేజ ఆధ్వర్యంలో వినాయకుని నిమజ్జనం



సంగారెడ్డి, తెలంగాణ మంజీరా న్యూస్ :

నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా పూజలందుకున్న గణనాథునికి గురువారం పసల్వాది గ్రామ ప్రజలు, భక్తులు, చిన్నారులు కలిసి వినాయకుని నిమజ్జన కార్యక్రమం పట్నం రవితేజ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా ఘనంగా నిర్వహించారు. మండల పరిధిలోని పసల్వాది గ్రామంలో హనుమాన్ యూత్ ఏర్పాటు చేసిన వినాయకుని శోభయాత్రలో చిన్నారుల ఆట పాటలతో, భక్తులు కోలాటం, భజనలు చేస్తూ గణపయ్యకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామంలో అడుగడుగునా భక్తులు స్వామి వారిని దర్శించుకున్నారు. వినాయక నిమజ్జనం విద్యుత్ కాంతి ల మధ్య గంగారతి భజన సంకీర్తన మధ్య ఆటపాటలతో గ్రామస్తులు, చిన్నారులు బై బై గణేష్ అంటూ, గణపతి బప్పా మోరియా అంటూ గణపయ్యను దర్శించుకున్నారు. పసల్వాది గ్రామంలో పట్నం మాణిక్యం, పట్నం రవితేజ నేతృత్వంలో జరిగిన కార్యక్రమంలో విద్యుత్ కాంతుల మధ్య

గంగారతి, భజన సంకీర్తనలు, ఆటపాటలతో

గ్రామస్తులు భారీ సంఖ్యలో పాల్గొని భక్తి భరిత వాతావరణంలో నిమజ్జన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. గ్రామ సంస్కృతిని మరింత బలోపేతం చేశాయి. వినాయక చవితి, హనుమాన్ జయంతి, శ్రీ రామనవమి వంటి పండుగల్లో విగ్రహ ప్రతిష్ఠ, భజనలు, సంకీర్తనలు, నిమజ్జనం నిర్వహించడం.
ప్రతి మంగళవారం లేదా పండుగల సమయంలో హనుమాన్ చాలీసా, రామభజనలు, గంగారతి కార్యక్రమాలు. సామాజిక సేవ, అన్నదానం, పేద విద్యార్థులకు సహాయం గ్రామ శుభ్రత, వృక్షారోపణం వయోవృద్ధులు, అనాథలకు సహాయం యువతకు సంబంధించిన కార్యక్రమాలు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు, యువకులను సంఘటితం చేయడం, సామాజిక అవగాహన కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ నిమజ్జన కార్యక్రమంలో గ్రామ ప్రజలు, భక్తులు, హనుమాన్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

రూ.100 కోట్లకు 'మాన్‌స్టర్' థియేట్రికల్ రైట్స్ .. సల్మాన్ ఖాన్ సినిమాకి భారీ బిజినెస్ టాక్

బాలీవుడ్ స్టార్ సల్మాన్ ఖాన్, లేడీ సూపర్‌స్టార్ నయనతార కలిసి నటిస్తున్న భారీ యాక్షన్ డ్రామా 'మాన్‌స్టర్'పై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. స్టార్ ప్రొడ్యూసర్ దిల్ రాజు నిర్మిస్తున్న ఈ చిత్రానికి వంశీ పైడిపల్లి దర్శకత్వం వహిస్తున్నారు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ ముంబైలో శరవేగంగా కొనసాగుతోంది. సల్మాన్ ఖాన్, నయనతార కాంబినేషన్‌తో పాటు దర్శకుడు వంశీ పైడిపల్లి, నిర్మాత దిల్ రాజు కలిసి చేస్తున్న సినిమా కావడంతో బాలీవుడ్, దక్షిణాది ప్రేక్షకుల్లోనూ ఈ ప్రాజెక్ట్‌పై ఆసక్తి పెరుగుతోంది. ప్రస్తుతం ముంబైలో కీలక సన్నివేశాలను చిత్రీకరిస్తున్న చిత్రబృందం.. అక్టోబర్‌లో విదేశాల్లో మరో షెడ్యూల్ నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు సమాచారం.కథకు కీలకంగా నిలిచే యాక్షన్ సన్నివేశాలతో పాటు విదేశీ లొకేషన్లలో కొన్ని ముఖ్యమైన సన్నివేశాలను తెరకెక్కించనున్నట్లు తెలుస్తోంది. సల్మాన్ ఖాన్, నయనతార ప్రధాన పాత్రల్లో కనిపించనున్న ఈ చిత్రంలో పలువురు ప్రముఖ నటులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. అరవింద్ స్వామి, రోనిత్ రాయ్, సీమా బిస్వాస్ తదితరులు ఈ ప్రాజెక్టులో భాగమయ్యారు. దీంతో సినిమాకు బాలీవుడ్ స్థాయిలోనే కాకుండా దక్షిణాది ప్రేక్షకులను ఆకట్టుకునేలా భారీ తారాగణం సిద్ధమవుతోంది. దిల్ రాజు నిర్మాణ సంస్థ నుంచి వస్తున్న ఈ చిత్రం.. ఆయన, సల్మాన్ ఖాన్ కలయికలో తెరకెక్కుతున్న తొలి సినిమా కావడం కూడా ప్రత్యేకతగా మారింది. వంశీ పైడిపల్లి గతంలో భారీ స్థాయి చిత్రాలను తెరకెక్కించిన అనుభవం ఉండటంతో ఈ ప్రాజెక్టును కూడా అత్యంత భారీగా రూపొందిస్తున్నట్లు సినీ వర్గాల్లో చర్చ జరుగుతోంది.ఇక 'మాన్‌స్టర్' సినిమాకు సంబంధించిన బిజినెస్ వ్యవహారాలపై తాజాగా ఆసక్తికరమైన వార్తలు వినిపిస్తున్నాయి. ఈ సినిమా దేశవ్యాప్త థియేట్రికల్ హక్కులను ప్రముఖ మల్టీప్లెక్స్ సంస్థ పీవీఆర్ ఐనాక్స్ సుమారు రూ. 100 కోట్లకు దక్కించుకున్నట్లు సినీ వ్యాపార వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. ఈ ఒప్పందం రిఫండబుల్ అడ్వాన్స్ విధానంలో కుదిరినట్లు కూడా సమాచారం. అంటే సినిమా విడుదలకు ముందే భారీ మొత్తంలో బిజినెస్ జరగడం ద్వారా ప్రాజెక్టుపై ఉన్న మార్కెట్ అంచనాలు ఎంత స్థాయిలో ఉన్నాయో అర్థమవుతోందని ట్రేడ్ వర్గాల్లో చర్చ జరుగుతోంది. అయితే ఈ రూ. 100 కోట్ల ఒప్పందానికి సంబంధించి నిర్మాత దిల్ రాజు, చిత్రబృందం లేదా పీవీఆర్ ఐనాక్స్ సంస్థ నుంచి ఇప్పటివరకు అధికారిక ప్రకటన వెలువడలేదు. అందువల్ల ప్రస్తుతం వినిపిస్తున్న ఈ బిజినెస్ వార్తను అధికారికంగా నిర్ధారించబడిన విషయంగా కాకుండా పరిశ్రమ వర్గాల్లో జరుగుతున్న ప్రచారంగానే చూడాలి. 'మాన్‌స్టర్'ను 2027 ఈద్ సందర్భంగా ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం.

రూ.2,490 కోట్లు తగ్గిన షారుఖ్ ఖాన్ సంపద.. అసలు కారణం ఇదే!



బాలీవుడ్ బాద్‌షా షారుఖ్ ఖాన్ ఆస్తికి సంబంధించి ఒక ఆసక్తికరమైన వార్త ఇప్పుడు అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. దేశంలోని ధనవంతుల జాబితాను రూపొందించే 'హురున్ ఇండియా రిచ్ లిస్ట్ 2026' తాజాగా ఒక నివేదికను విడుదల చేసింది. దీని ప్రకారం, గత ఏడాదితో పోలిస్తే షారుఖ్ ఖాన్ ఆస్తి కాస్త తగ్గింది. గతేడాది ఆయన ఆస్తి విలువ రూ. 12,490 కోట్లుగా ఉండగా, ఈ ఏడాది అది రూ. 2,490 కోట్లు తగ్గి రూ. 10,000 కోట్లకు చేరింది. ఆయన వ్యాపారాలు, నిర్మాణ సంస్థ 'రెడ్ చిల్లీస్ ఎంటర్‌టైన్‌మెంట్', ఐపీఎల్ టీమ్ 'కోల్‌కత్తా నైట్ రైడర్స్' వంటి వాటిని లెక్కలోకి తీసుకుని ఈ అంచనా వేశారు. ఆస్తి కొంత తగ్గినా సరే, భారతదేశంలో అత్యధిక ఆస్తులున్న నటుడిగా షారుఖ్ ఖాన్ మాత్రం తన నెంబర్ వన్ స్థానాన్ని పదిలంగా కాపాడుకున్నారు. ఈ జాబితాలో అమితాబ్ బచ్చన్ రూ. 4,000 కోట్లతో రెండో స్థానంలో ఉండగా, సల్మాన్ ఖాన్ (రూ. 3,000 కోట్లు), హృతిక్ రోషన్ (రూ. 2,500 కోట్లు) తర్వాతి స్థానాల్లో నిలిచారు.మరోవైపు సినిమాల విషయంలో షారుఖ్ జోరు ఏమాత్రం తగ్గలేదు. ప్రస్తుతం ఆయన సిద్ధార్థ్ ఆనంద్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న భారీ యాక్షన్ సినిమా 'కింగ్' షూటింగ్‌లో బిజీగా ఉన్నారు. ఈ సినిమా డిసెంబర్ 24న ప్రేక్షకుల ముందుకు రానుంది

'జార్జ్‌క్రిష్'లో మానస

''దేవకి నందన వాసుదేవ' చిత్రంతో తెలుగు ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చింది హైదరాబాద్ సొగసరి మానస వారణాసి. 'కపుల్‌ఫ్రెండ్లీ' సినిమా ద్వారా యువతరానికి చేరువైంది. తాజాగా ఈ భామ తెలుగులో భారీ ఆఫర్‌ను దక్కించుకుంది. శర్వానంద్ నటిస్తున్న యాక్షన్ కామెడీ ఎంటర్‌టైనర్ 'జార్జ్‌క్రిష్'లో ఆమెను కథానాయికగా ఖరారు చేశారు.భాషా కోర్సులు నేర్చుకోండి శ్రీను వైట్ల దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రాన్ని రామబ్రహ్మం సుంకర నిర్మిస్తున్నారు. కథాగమనంలో మానస వారణాసి పాత్ర చాలా కీలకంగా ఉంటుందని, శర్వానంద్‌తో ఆమె ప్రేమాయణం ఆద్యంతం ఆసక్తిగా సాగుతుందని మేకర్స్ తెలిపారు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ హైదరాబాద్‌లో జరుగుతున్నది. సంక్రాంతికి విడుదలకానుంది

'ఆ రోజు నాకు రెండో జీవితం దక్కింది'.. ఐదేళ్ల క్రితం ప్రమాదాన్ని గుర్తుచేసుకున్న సాయి దుర్గా తేజ్

మెగా హీరో సాయి దుర్గా తేజ్ జీవితంలో 2021 సెప్టెంబర్ నెలకు ప్రత్యేకమైన స్థానం ఉంది. ఆ నెలలో జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ఆయన.. కొంతకాలం సినిమాలకు దూరంగా ఉండి చికిత్స తీసుకున్నారు. ప్రమాదం నుంచి క్రమంగా కోలుకుని మళ్లీ సినిమాల్లోకి వచ్చారు. ఇప్పుడు ఆ ప్రమాదం జరిగి ఐదేళ్లు పూర్తయిన సందర్భంగా సాయి దుర్గా తేజ్ చేసిన భావోద్వేగ పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఐదేళ్ల క్రితం ఇదే రోజున తనకు జీవితంలో రెండో అవకాశం లభించిందని సాయి దుర్గా తేజ్ పేర్కొన్నారు. కుటుంబ సభ్యులు, స్నేహితులు, అభిమానులు అందించిన అండ తన కోలుకునే ప్రయాణంలో ఎంతో కీలకంగా నిలిచిందని చెప్పారు. వారి ప్రేమ, ప్రార్థనలు, సందేశాలు తనకు కష్టమైన రోజుల్లో ముందుకు సాగేందుకు బలాన్ని ఇచ్చాయని గుర్తుచేసుకున్నారు.ప్రమాదంలో ఎదురైన గాయాల నుంచి తాను దాదాపు 90 శాతం వరకు కోలుకున్నానని సాయి దుర్గా తేజ్ తెలిపారు. అయితే మాటతీరు సహా కొన్ని విషయాల్లో ఇంకా పూర్తిగా మెరుగుపడేందుకు కృషి చేస్తున్నానని చెప్పారు. ప్రతిరోజూ ఒక్కో అడుగు ముందుకు వేస్తూ కోలుకుంటున్నానని పేర్కొన్నారు. కష్టమైన ప్రతి రోజు, ఎదురుదెబ్బ తగిలిన ప్రతి సందర్భం, వదిలేయడం సులభంగా అనిపించిన ప్రతి క్షణంలోనూ మీ ప్రేమే నాకు బలాన్ని ఇచ్చింది. ఐదేళ్ల తర్వాత కూడా నేను నిలబడి ఉన్నాను. పోరాడుతున్నాను. జీవిస్తున్నాను అనే భావాన్ని ఆయన తన పోస్ట్‌లో వ్యక్తం చేశారు. తన కోసం ప్రార్థించిన ప్రతి ఒక్కరికీ, పుట్టినరోజు శుభాకాంక్షలు చెప్పినవారికి, ప్రతి సందేశం ద్వారా ప్రేమను పంచుకున్నవారికి సాయి దుర్గా తేజ్ కృతజ్ఞతలు తెలిపారు. తాను ఈ స్థాయిలో ఉండటానికి అభిమానుల ప్రేమ కూడా ఒక ముఖ్యమైన కారణమని చెప్పారు.తన ప్రమాదం నుంచి అందరూ ఒక విషయాన్ని నేర్చుకోవాలని సాయి దుర్గా తేజ్ సూచించారు. ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని కోరారు. హెల్మెట్ ధరించడం చిన్న నిర్ణయంలా కనిపించినా.. ప్రాణాలను కాపాడటంలో అది ఎంతో కీలకమని తన అనుభవం ద్వారా చెప్పారు.ప్రమాదం తర్వాత సాయి దుర్గా తేజ్ మళ్లీ సినిమాల్లోకి రావడం కూడా అభిమానుల్లో ప్రత్యేకమైన ఆనందాన్ని కలిగించింది. ఇప్పుడు ఆయన వరుసగా సినిమాలు చేస్తూ తన కెరీర్‌ను కొనసాగిస్తున్నారు. ఇక సాయి దుర్గా తేజ్ నటిస్తున్న తాజా చిత్రం 'సంబరాల ఏటిగట్టు'. రోహిత్ కేపీ ఈ సినిమాతో దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. జగపతి బాబు, ఐశ్వర్య లక్ష్మి, శ్రీకాంత్, సాయి కుమార్, అనన్య నాగళ్ల తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. బాలీవుడ్‌కు చెందిన ఓ ప్రముఖ నటుడు కూడా ఈ చిత్రంలో ముఖ్యమైన పాత్రలో కనిపించనున్నట్లు సమాచారం. ప్రైమ్ షో ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై కె. నిరంజన్ రెడ్డి, చైతన్య రెడ్డి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. వెట్రివేల్ పళనిస్వామి ఛాయాగ్రహణం అందిస్తుండగా.. బి. అజనీష్ లోక్‌నాథ్ సంగీతం సమకూరుస్తున్నారు. భారీ యాక్షన్ అంశాలతో తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని వచ్చే ఏడాది సంక్రాంతి సందర్భంగా జనవరి 12న పాన్ ఇండియా స్థాయిలో విడుదల చేయాలని చిత్రబృందం సన్నాహాలు చేస్తోంది.